## సిఎం సహాయనిధి చెక్కు పంపిణీ



ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కును అందచేస్తున్న నాంపల్లి నియోజకవర్గం ఇన్‌చార్జ్ సిహెచ్.ఆనంద్‌కుమార్‌గౌడ్

అప్జల్‌గంజ్, ఆగస్టు 12 ప్రభాతవార్త: నాంపల్లి నియోజవర్గానికి చెందిన ఓ మహిళా అనారోగ్యంతో భాదపడుతూ ముఖ్యమంత్రి సహాయనిధికి ధరఖాస్తు చేసుకున్నారు. తెలంగాణ రాష్ట్ర మంత్రి తలసానిశ్రీనివాస్ యాదవ్ సహాకారంతో అనారోగ్యానికి గురైన బాలికకు ముఖ్యమంత్రి కెసిఆర్ సహాయనిధి మంజూరైన చెక్కును అంద చేశారు. ఈ చెక్కును నాంపల్లి నియోజకవర్గం టిఆర్ఎస్ ఇన్‌చార్జ్ సిహెచ్.ఆనంద్‌కుమార్‌గౌడ్ చేతుల మీదుగా అందచేశారు. ఈకార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి జనంలోకి జనసేన

కెపిహెచ్‌బి కాలనీ, ఆగస్ట్ 12, ప్రభాతవార్త : కూకట్‌పల్లి నియోజకవర్గంలో నేటి నుండి జనసేన పార్టీ ఆధ్వర్యం లో జనంలోకి జనసేన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కూకట్‌పల్లి నియోజకవర్గం జనసేన ఇన్‌చార్జ్ నేమూరి శంకర్‌గౌడ్ తెలియజేశారు. ఆదివారం ఉదయం 9గంటలకు నియోజకవర్గంలోని ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ నుండి జన శ్రేణులతో కలిసి పాదయాత్ర చేయనున్నట్లు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన జనసైనికులు, వీరమహిళలు, పవన్ కళ్యాణ్ అభిమానులు పాల్గొని విజయవంతం చేయవలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

## అన్నిదానాల్లో కన్న అన్నదానం గొప్పది : జంపన,గజ్జెల



6వ వార్డు మహాత్మనగర్‌లో అన్నదానం చేస్తున్న గజ్జెల నాగేశ్,జంపనప్రతాప్ తదితరులు

అడ్డగుట్ట,ఆగస్టు 12 ప్రభాతవార్త: అన్నిదానాల్లో కన్న అన్నదానం గొప్పదని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్, బేవరేజెస్ కార్పోరేషన్ చైర్మన్ గజ్జెల నాగేశ్‌లు తెలిపారు. శనివారం కంటోన్మెంట్ 6వ వార్డు మహాత్మ నగర్‌లోని మహాంకాళి ఆలయ 14వ వార్షికోత్సవ వేడుకలను పురసర్కరించుకొని అన్నదాన కార్యక్రమానికి వారుముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో మాజీ బోర్డు సభ్యుడు పాండుయాదవ్, వి.ఆర్. ఆసుపత్రి మేనేజింగ్ ఎండి.నందికిషోర్, ఆలయ కమిటీ సభ్యులు అశోక్, ప్రేమ్,పోచయ్య, కాశిరాజు, రాజుకుమార్, ప్రభాకర్, చంద్రశేఖర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## మహా ధర్నాకు బైక్ వెళ్లిన కార్పొరేటర్ రాకేష్‌జైస్వాల్



బేగంబజార్,ఆగస్టు 12ప్రభాతవార్త: భారతీ జనతా పార్టీ అధ్యక్షులు కిషన్‌రెడ్డి పిలుపు మేరకు శనివారం నిర్వహించిన ఇందిరాపార్క్ వద్ద చేపట్టిన మహా ధర్నాకు జాంబాగ్ డివిజన్ బిజెపి కార్పొరేటర్ రాకేష్‌జైస్వాల్ ఆద్వర్యంలో బిజెపి మయూర్ కాలేకర్,రఘు, అనిల్‌యాదవ్,రాజు తదితరులు పెద్ద ఎత్తున్న ద్విచక్రవాహనాలపై వెళ్లారు.

## ధర్నాకు తరలివెళ్లిన నాయకులు



తెలంగాణ బిజెపి ఆద్వర్యంలో ఇందిరాపార్క్ వద్ద నిర్వహించిన తెలంగాణ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిర్వహించిన మహా ధర్నా కార్యక్రమానికి గన్‌ఫౌండ్రి డివిజన్ కార్పొరేటర్ డాక్టర్ సురేఖ,తెలంగాణ బిజెపి దళిత మోర్చ ఉపాధ్యక్షులు ఓప్రకాష్‌బిస్వా,బిజెపి నాయకులు రాకేష్,బంగారు సుధీర్‌కుమార్,మహిళలు పెద్ద ఎత్తున్న తరలివెళ్లారు.

## పాతబస్తీలో యాంటి డ్రగ్స్ అవేర్‌నెస్ ర్యాలీ

చార్మినార్,ఆగస్టు 12 ప్రభాతవార్త : హుస్సేనీఆలం పోలీసుల ఆధ్వర్యంలో శనివారం పాతబస్తీలోని ముర్గీచౌక్‌తో పాటు పలు ప్రాంతాలలో యాంటి డ్రగ్స్ అవేర్‌నెస్ ర్యాలీ జరిగింది.ఈ స ందర్భంగా హుస్సేనీ ఆలం పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ నాగేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ యువత మాదక ద్రవ్యాల అలవాట్లకు దూరంగా ఉండాలని తెలిపారు.నగర పోలీస్ కమిషనర్ ఆదేశాలు మేరకు డిసిపి సాయి చైతన్య ఆధ్వర్యంలో పాతబస్తీలో యాంటి డ్రగ్స్ అవేర్‌నెస్ ర్యాలీని నిర్వహించామని ఆయన తెలియజేశారు.ఎస్ఐ నవీన్‌తో పాటు పలువురు పోలీసులు,స్థానిక ప్రజలు ఈ ర్యాలీలో పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం

నిజాంపేట, ఆగస్టు 12 ప్రభాతవార్త : నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 191లో నివాసం ఉంటున్న మంజుల కూతురు డిప్లొమా చేసింది. ఉన్నత చదువులు చదివేందుకు ఆర్థిక స్థోమత సరిపోకపోవడంతో సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్‌రెడ్డిని ఆశ్ర యించారు. స్పందించిన ఆయన అమ్మాయి చదువు కోసం తనవంతుగా రూ,50వేలు ఆర్థిక సహాయం చేశారు.

## తక్షణమే డబుల్ బెడ్‌రూంలు కేటాయించండి

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ కొరడాల నరేశ్**



ధర్నాలో పాల్గొన్న బిజెపి శ్రేణులు

మూసాపేట, ఆగస్ట్ 12, ప్రభాతవార్త : శేరిలింగంపల్లి నియోజకవర్గంలో డబుల్ బెడ్‌రూంల కోసం పేద ప్రజలు లక్షలాదిగా అప్లయ్ చేసుకున్నారని, అర్హులైన వారందరికి తక్షణమే డబుల్ బెడ్‌రూంలు కేటాయించాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ కొరడాల నరేశ్ డిమాండ్ చేశారు. డబుల్ బెడ్‌రూంలు పేద ప్రజలకు కేటాయించాలనే ఉద్దేశ్యంతో డాక్టర్ నరేశ్ ఆధ్వర్యంలో శనివారం వివినగర్ అల్లూరి సీతారామరాజు విగ్రహం నుంచి ఇందిరా పార్క్ వద్ద ధర్నా చేయడానికి పెద్ద సంఖ్యలో ప్రజలు, బిజెపి శ్రేణులతో తరలి వెళ్ళారు. ఈ సందర్భంగా నరేశ్ మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం 2014 నుంచి డబుల్ బెడ్‌రూంల ఆశ చూపి ఓట్లు దండుకుని రెండోసారి కూడా ప్రభుత్వం ఏర్పాటు చేసుకుని 10 సంవత్సరాలు పూర్తి కావస్తున్నప్పటికీ ఇప్పటివరకు కట్టినవి ఒక్కటి కూడా కేటాయించడంలేదని ఆరోపించారు. ముఖ్యంగా శేరిలింగంపల్లి నియోజకవర్గంలో పేద ప్రజలు లక్షలాదిగా ఉన్నారని వారందరికీ ఉండడానికి ఇల్లులు లేక కిరాయిలు కట్టలేక ఇబ్బంది పడుతున్నారని వారందరికి తక్షణమే కట్టిన ఇల్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. డబుల్ బెడ్‌రూంలే కాక కోళ్ళు కమ్ముకోవడానికి అల్లుడు వస్తే పండుకోవడానికి ఇల్లు కట్టిస్తా అని అబద్దం చెప్పిన ముఖ్యమంత్రికి తగ్గట్టు శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ఇల్లులేని పేద ప్రజలు ఎక్కడైనా గుడిసెలు వేసుకుంటే వాటిని కూల్చి బడా బాబులకు కట్టబెడుతున్నారని దుయ్యబట్టారు. ఈ ధర్నా కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మువ్వ సత్యనారాయణ, సురభి రవీందర్‌రావు, జానకి రామరాజు, నరేందర్‌రెడ్డి, దుర్గాప్రసాద్, హరికృష్ణ, భూపాల్‌రెడ్డి, కమలాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి

**కార్పోరేటర్ వెంకటేష్‌గౌడ్**



కాలనీలో పర్యటిస్తున్న కార్పోరేటర్ వెంకటేష్‌గౌడ్

కెపిహెచ్‌బి కాలనీ, ఆగస్టు 12, ప్రభాతవార్త : ఆల్విన్ కాలనీ డివిజన్‌లో సమస్యల పరి ష్కారం కోసం నిరంతరం పాటుపడుతున్నామని కార్పోరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ పేర్కొన్నారు. డివిజన్ పరిధిలోని సాయినగర్ వెస్ట్‌లో డ్రైనేజీ, రోడ్ల పెండింగ్ వర్క్స్ ఉన్నాయని కాలనీ వాసులు కార్పోరేటర్ దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించిన కార్పోరేటర్ వెస్ట్ సాయినగర్‌లో శనివారం పాదయాత్ర చేసి సమస్యలను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాయినగర్ వెస్ట్ కాలనీలో ఇప్పటికే తొంబై శాతం అభివృద్ధి పనులు పూర్తయ్యాయని, పెండింగ్‌లో ఉన్న రోడ్డు నెంబర్ 9,10 లో డ్రైనేజీ నిర్మాణ పనులు పూర్తయి, సీసీ రోడ్డు నిర్మించవలసి ఉందన్నారు. పనులు త్వరలో ప్రారంభించి సీసీ రోడ్డును నిర్మిస్తామని అన్నారు. అలాగే రోడ్డు నెంబర్ 6,8,11లలో డ్రైనేజి లైన్ పెండింగ్ పనులు ఉన్నాయని వాటిని కూడా త్వరలో పూర్తి చేస్తామని కాలనీ వాసులకు హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఉపాధ్యక్షులు రాజేష్‌చంద్ర, శివరాజ్ గౌడ్, ప్రభాకర్, శ్రీధర్, వాసుదేవరావు, పోశెట్టిగౌడ్, ఉమేష్, సంతోష్ బిరాదర్, నవీన్, ధీరజ్, విష్ణు పాల్గొన్నారు.

## క్రిస్టియన్ మైనార్టీలకు అండగా తెలంగాణ ప్రభుత్వం

**మాజీ కార్పొరేటర్ సురేష్‌రెడ్డి**

జీడిమెట్ల, ఆగస్టు 12 ప్రభాతవార్త : మణిపూర్‌లో జరిగిన విధ్వంసాన్ని వ్యతిరేకిస్తూ సుభాష్‌నగర్ డివిజన్ పరిధిలోని చర్చిసంఘాల పాస్టర్లు, క్రైస్తవుల ఆధ్వర్యంలో భీమాగార్డెన్ నుండి ఐడిపిఎల్ చౌరస్తా వరకు చేపట్టిన శాంతి ర్యాలీని మాజీ కార్పొరేటర్ సురేష్‌రెడ్డి ప్రారంభించి ర్యాలీలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మణిపూర్‌లో ప్రజల మధ్య మత ఘర్షణలు జరగుతుంటే కేంద్ర ప్రభుత్వం చోద్యం చూసుందని అన్నారు. మత్తచిచ్చులతో ప్రజలు కొట్టుకుచస్తున్నా ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం భాదకరమని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం క్రిస్టియన్ మైనార్టీలకు ఎల్లవేళలా అండగా ఉంటుందని పేర్కొన్నారు. తెలంగాణలో మతఘర్షణలకు చోటు ఉండదని, ఎటువంటి అపోహాలకు పోవద్దని సూచించారు. కార్యక్రమంలో మత సంఘం సభ్యులు, పాస్టర్లు పాల్గొన్నారు.

## అంబర్‌పేటలో డ్రైనేజీ, మంచినీటి పైప్‌లైన్‌లు, సిసి రోడ్లు



సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే, కార్పోరేటర్

హైదరాబాద్, ఆగస్టు 12 ప్రభాత వార్త: అంబర్‌పేట డివిజన్ లోని రఘునాథ్ నగర్‌లో 18 లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్డు పనులను శనివారం అంబర్‌పేట నియోజకవర్గం ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ ఇ.విజయ్ కుమార్‌గౌడ్ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ రఘునాథ్‌నగర్‌లో పాదయాత్ర నిర్వహించారు. స్థానికంగా ఉన్న డ్రైనేజీ సమస్యను గుర్తించిన ఆయన వెంటనే సమస్యను పరిష్కారించాలని అధికారులకు ఆదేశించారు. స్థానిక ప్రజల అవసరాల మేరకు అన్ని ప్రజా సమస్యలను పరిష్కారించాలని ఆయన అధికారులకు సూచించారు. అంబర్‌పేట డివిజన్‌లోని ప్రతిబస్తీలో అవసరమైన ప్రతిచోట నూతన డ్రైనేజీ లైన్‌లు, మంచినీటి లైన్‌లు, నూతన సిసి రోడ్లు వేయడం జరుగుతుందని ఎమ్మెల్యే చెప్పారు. ఈ కార్యక్రమంలో అధికారులు యాదగిరిరెడ్డి, దుర్గ, రమేష్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు జాఫర్, బస్తీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజలకు ఇచ్చిన హామీలను కెసిఆర్ ఖూనీ చేశారు



ఇందిరాపార్కుకు తరలిన బిజెపి నేతలు, మహాలక్ష్మిరామన్‌గౌడ్

హైదరాబాద్, ఆగస్టు 12 ప్రభాతవార్త: గత 9 సంవత్సరాలుగా సిఎం కెసిఆర్ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఖూనీ చేస్తున్నారని, కల్లబొల్లి మాటలతో ప్రజలను మభ్యపెడుతున్నారని హిమాయత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ జి.మహాలక్ష్మిరామన్‌గౌడ్ ఆరోపించారు. ఇప్పటికైనా కెసిఆర్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని, లేని పక్షంలో వచ్చే ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెపుతారని హెచ్చరించారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు డబుల్ బెడ్‌రూం కోసం శనివారం ఇందిరాపార్కు వద్ద నిర్వహించే ధర్నాకు వందలాది మంది కార్యకర్తలతో మెల్కోటి పార్కు నుంచి బయలుదేరి వెళుతూ ఆమె ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రామన్‌గౌడ్, నర్సింగ్‌గౌడ్, మహేష్, జైస్వాల్, మల్లేష్, జాకీ, బిందియా, సత్య నారాయణలాల్, సుజాత, ప్రవీణ్, వేణుగోపాల్‌యాదవ్, సాయి, శారద, నరేష్, పూజ, అనూష, దేవి, హితేష్ అనిల్, అఖిల్, రాజుగౌడ్, భాను పాల్గొన్నారు.

## ప్రజాశ్రేయస్సుకు స్వచ్ఛంద సంస్థలు చేస్తున్న సేవలు అభినందనీయం: దైవజ్ఞశర్మ



ఆవిష్కరిస్తున్న సరస్వతి ఉపాసకులు దైవజ్ఞశర్మ తదితరులు

చిక్కడపల్లి, ఆగస్టు 12 ప్రభాతవార్త: ప్రజాశ్రేయస్సు కోసం స్వచ్ఛంద సంస్థలు చేస్తున్న సేవలు అభినందనీయమని సరస్వతి ఉపాసకులు దైవజ్ఞశర్మ అన్నారు సహృదయ చారిటబుల్ ట్రస్ట్ స్వచ్ఛంద సంస్థ ఆవిర్భావ సభ శనివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో జరిగింది. ముఖ్యఅతిథిగా దైవజ్ఞశర్మ హాజరై ఆవిష్కరించి ప్రసంగించారు. ప్రతి ఒక్కరు సేవాగుణాన్ని అలవర్చుకోవాలని సూచించారు. ప్రజలకు సేవ చేయాలనే మంచి లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఈ సంస్థ నిర్వాహకులను అభినందించారు. నిర్వాహక సంస్థ అధ్యక్షురాలు ఎ.కనకదుర్గ మాట్లాడుతూ తమ సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్యఆరోగ్య శిబిరాలు, పేదలకు అన్ని విధాలుగా సహాయం అందించడం, పేద విద్యార్థులకు ఉన్న చదువులకోసం ఆర్థిక సహాయం చేసే కార్యక్రమాలను చేపడుతామన్నారు. కార్యక్రమంలో సంస్థ ఉపాధ్యక్షుడు సినాయి కిరణ్‌నిధి, ప్రధాన కార్యదర్శి శ్రీపాద విశ్వకర్మ, సంయుక్త కార్యదర్శి రామసుబ్బారావు, కోశాధికారి లక్ష్మి, సలహాదారు సురేశ్, లీగల్ సలహాదారు డి.వెంకటేశ్వర్ పాల్గొన్నారు.

## కళ్యాణమండపం నిర్మాణానికి విరాళం



విరాళం అందజేస్తున్న హన్మంత్‌రెడ్డి

పేట్‌బషీరాబాద్, ఆగస్టు 12 ప్రభాతవార్త : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, జీడిమెట్ల డివిజన్ పరిధిలోని గాయత్రిహోమ్స్, గోదావరిహోమ్స్ తదితర ప్రాంతాల్లో టిపిసిసి ప్రతినిధి కొలన్ హన్మంత్‌రెడ్డి పర్యటించారు. ఈసందర్భంగా గాయత్రిహోమ్స్‌లో నూతనంగా నిర్మిస్తున్న కళ్యాణ మండపంను సందర్శించి విరాళం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పదిమందికి ఉపయోగపడే పనులకు తనవంతు సహాకారం ఉంటుందన్నారు. కార్యక్రమంలో గాయత్రిహోమ్స్, గోదావరి హోమ్స్ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## మహాధర్నాకు తరలిన కుత్బుల్లాపూర్ బిజెపి శ్రేణులు



పార్టీశ్రేణులతో కలిసి ధర్నాకు తరలివెళ్తున్న మాజీఎమ్మెల్యే శ్రీశైలంగౌడ్

జీడిమెట్ల, ఆగస్టు 12 ప్రభాతవార్త: అర్హులైన పేదలకు డబుల్‌బెడ్‌రూం ఇండ్లు కేటాయించాలని డిమాండ్ చేస్తూ భాజపా రాష్ట్ర అధ్యక్షులు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇందిరాపార్క్ వద్ద నిర్వహించే మహాధర్నాకు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ నియోజకవర్గం భాజపా శ్రేణులతో కలిసి ర్యాలీగా వెళ్లారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు నిర్మాణం పూర్తి చేసిన పేదలకు కేటాయించడం ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. వెంటనే అర్హులై పేదలందరికి ఇండ్లను కేటాయించాలని లేనిపక్షంలో పోరాటం కొనసాగిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## ఉచిత వైద్యశిబిరానికి మంచి స్పందన



పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

నిజాంపేట, ఆగస్టు 12 ప్రభాతవార్త : నిజాంపేట కార్పొరేషన్ పరిధి బండారి లేఅవుట్‌లో కాలనీ సంక్షేమసంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్యశిబిరానికి మంచి స్పందన లభించింది. బెస్ట్‌విజన్ ఐ హాస్పిటల్ వైద్యులు సుమారు 100మందికి పైగా స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించి కంటి చూపుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో సంక్షేమసంఘం అధ్యక్షులు నర్సింహా రెడినడ, సభ్యులు కాంతారావు, నారాయణరావు, వెంకటనర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరా పార్కుకు బీజేపీ ర్యాలీ



ర్యాలీగా వెళుతున్న మేకల సారంగపాణి తదితరులు

సికింద్రాబాద్, ఆగస్టు 12 ప్రభాతవార్తః పేద ప్రజలకు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను వెంటనే అందించాలనే డిమాండ్‌తో బీజేపీ చలో ఇందిరాపార్క్ కార్యాక్రమంలో సికింద్రాబాద్ నేతలు పెద్దయెత్తున ర్యాలీగా బయలుదేరి వెళ్ళారు. సికింద్రాబాద్ నేత మేకల కీర్తి హర్షకిరణ్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యాక్రమంలో మహంకాళి జిల్లా ప్రధానకార్యదర్శి మేకల సారంగపాణి, ఉపాధ్యక్షుడు రాచమల్ల కృష్ణమూర్తి, కనకట్ల హరి, కన్నాబిరామ్, రాజు, హనుమంతు, శ్రీదర్, గణేష్, కరుణాకర్, దత్తు, సురేష్, శ్రీనివాస్, రాజ్‌కుమార్, ఓములర, శ్యామ్ లావణ్య, అమరావతి ఇతర నేతలు పాల్గొన్నారు.

**వారాసిగూడలో..** బీజేపీ రాష్ట్ర నాయకుడు పి. రవిప్రసాద్ గౌడ్ ఆధ్వర్యంలో ఇందిరాపార్కుకు ర్యాలీ నిర్వహించారు. ఇందిరా పార్క్ వద్ద నిర్వహించిన ధర్నాలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ స్వరూపాగౌడ్, సత్యనారాయణ, సుధాకర్, చైతన్య, నాగేశ్వర్‌రావు, వెంకటేష్, నవీన్ ఇతర నేతలు పాల్గొన్నారు.

## సంగీత నృత్యనీరాజనంతో స్వతంత్ర భారతికి నాట్యహారతి




పురస్కారగ్రహీతలతో వేణుగోపాలాచారి, శ్రీనివాసగుప్త

నాంపల్లి, ఆగస్టు 12 ప్రభాతవార్త : శిఖరం ఆర్ట్స్ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని సమాజసేవకులను ప్రైడ్ ఇండియా ఐకాన్ అవార్డులతో సన్మానించి వారి బాధ్యతను మరింత పెంచుతున్నాయని స్వీకర్తలు గమనించి తమ విశేషసేవలు అందించాలని తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ కార్పొరేషన్ ఛైర్మన్ డా. సుముద్రాల వేణుగోపాలాచారి అన్నారు. ఉప్పల శ్రీనివాసగుప్త నేటి అవార్డు గ్రహీతలు దేశభక్తితో తమ సమాజసేవను బాధ్యతాయుతంగా మరింతమందికి అందించాలని సూచించారు. భారత 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ప్రముఖ సాంస్కృతిక సంస్థ శిఖరం ఆర్ట్ థియేటర్స్ వ్యవస్థాపక కార్యదర్శి జి.కృష్ణ నిర్వహణలో తెలంగాణ సారస్వత పరిషత్తులోని డా. దేవులపల్లి రామానుజరావు కళామందిరంలో సరస్వతి ఉపాసకుడు దైవజ్ఞశర్మ సభాధ్యక్షతన జరిగిన స్వతంత్ర భారతికి నాట్యహారతి సంగీత నృత్యనీరాజనం; ప్రముఖులకు ప్రైడ్ ఇండియా ఐకాన్ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డా. సముద్రాల వేణుగోపాలాచారి విశిష్ట అతిథి తెలంగాణ రాష్ట్ర పర్యాటకాభివృద్ధి కార్పొరేషన్ పూర్వ ఛైర్మన్ ఉప్పల శ్రీనివాసగుప్త, గౌరవ అతిథులు శివనర్సింహన్‌స్వామి, భాగ్యశ్రీ, రాంచందర్, ప్రసాద్ పాల్గొన్నారు.

## స్కైవే, ఫ్లైఓవర్ల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం స్థలాలు

**కేటాయించడం అభినందనీయం : మహేశ్వర్ రెడ్డి**



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి తదితరులు

కంటోన్మెంట్,ఆగస్టు 12 ప్రభాతవార్త: కంటోన్మెంట్ ప్రజల ఇబ్బందులు తొలగించేందుకు, జాతీయ రహదారుల్లో ప్రమాదాలు జరుగకుండా జాతీయ రహదారుల విస్తరణ, స్కైవేల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్న 158 ఎకరాల స్థలాలను రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగించేందుకు ప్రతిపాధనలు సిద్ధం చేసినందుకు హర్షం వ్యక్తం చేస్తున్నామని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి తెలిపారు. శనివారం 1వ వార్డు బోయిన్‌పల్లిలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రోడ్ల విస్తరణకు, స్కైవేల నిర్మాణాలకు ఆర్మీ స్థలాలను కేటాయించాలని ముఖ్య మంత్రి కేసిఆర్,ఐటీ శాఖ మంత్రి కేటీఆర్‌లు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తితెచ్చినందుకుకే ఈ నిర్ణయం తీసుకున్నారని కేంద్రం తీసుకున్ననిర్ణయం 8 యేండ్లక్రితం తీసుకున్నట్లైతే రోడ్డు ప్రమాదాలు తగ్గుముఖం పట్టేవన్నారు. అదే విధంగా జూబ్లీ బస్టేషన్ నుంచి శామీర్‌పేట్, సుచిత్ర,మేడ్చెల్ వైపు వెళ్లాలన్నా గంట సమయం పడుతుందన్నారు. స్కైవేల నిర్మాణం జరిగితే రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని 10, 15 నిమిషాల వ్యవధిలో ఆ గమ్య స్థానాలకు చేరే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ బోర్డు ఎసభ్యులు పాండు యాదవ్, లోకనాథం, నళినికిరణ్, అనితా ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## దిగ్విజయంగా 100వ రోజు ప్రగతియాత్ర : ఎమ్మెల్యే వివేకానంద్



ఎమ్మెల్యే వివేకానంద్‌కు భారీమాలను వేస్తున్న బిఆర్ఎస్ శ్రేణులు

నిజాంపేట, ఆగస్టు 12 ప్రభాతవార్త : అభివృద్ధి పనులు, సంక్షేమపథకాలను ప్రజలకు వివరించి ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకోవడమే ప్రగతియాత్ర ముఖ్య ఉద్దేశ్యం అని ఎమ్మెల్యే వివేకానంద్ పేర్కొన్నారు. ప్రగతియాత్ర 100వ రోజులో భాగంగా నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ 18వ వార్డులో ఆయన పర్యటించారు. 99రోజులు విజయవంతంగా పూర్తి చేసుకొని 100వ రోజు సందర్భంగా నాయకులు, బిఆర్ఎస్ శ్రేణులు, అభిమానులు ఆయనను భారీమాలతో సత్కరించి ఘనస్వాగతం పలికారు. ఈసందర్భంగా వార్డు పరిధిలోని శ్రీహోమ్స్‌కాలనీ, ఎస్‌జెబిహోమ్స్‌కాలనీ, నందనవనంకాలనీ, రేణుకాఎల్లమ్మకాలనీ, సాయిఅనురాగ్‌కాలనీలలో పాదయాత్ర నిర్వహించి రూ,2కోట్ల37లక్షల నిధులతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో మేయర్ కొలన్ నీలారెడ్డి, బిఆర్ఎస్ అధ్యక్షులు రంగరాయప్రసాద్, కమీషనర్ రామక్రిష్ణ,కార్పొరేటర్లు, కో-ఆప్షన్‌సభ్యులు, డివిజన్ అధ్యక్షులు, సంక్షేమసంఘాల ప్రతినిధులు, నాయకులు, ఆయా కాలనీవాసులు పాల్గొన్నారు.

## నిరుద్యోగులకు ఉపాధి కల్పించడమే సెట్విన్ లక్ష్యం

**యువజన సర్వీసుల శాఖ ముఖ్యకార్యదర్శి సబ్యసాచి ఘోష్**



సర్టిఫికేట్లు పొందిన విద్యార్థులతో సబ్యసాచి ఘోష్,ఎంఎల్‌సి మీర్జా రియాజ్, వేణుగోపాల్‌రావు తదితరులు

హైదరాబాద్, ఆగస్టు 12,ప్రభాతవార్త: నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పించడమే సెట్విన్ లక్ష్యమని రాష్ట్ర ప్రభుత్వ యువజన సర్వీసుల శాఖ ముఖ్యకార్యదర్శి సబ్యసాచి ఘోష్ అన్నారు. ఈమేరకు శనివారం బంజారా హిల్స్‌లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థ సెట్విన్ మేనేజింగ్ డైరెక్టర్ కె.వేణుగోపాల్‌రావు ఆధ్వర్యంలో నిర్వహించిన స్నాతకోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిధిలుగా సబ్యశాచి గోష్, ఎంఎల్‌సి మీర్జా రియాజ్ ఉల్ హసన్ ఎఫెంది హాజరై డిప్లమా హోల్డర్లకు సర్టిఫికేట్లు ప్రధానం చేయడంతోపాటు, చెప్పిన సంస్థలో శిక్షణ పొంది దేశవిదేశాల్లో స్థిరపడిన నిరుద్యోగ యువతీ యువకులకు ప్రోత్సాహక సర్టిఫికేట్లు అందించి ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా సభ్యసాచి మాట్లాడుతూ సెట్విన్ సంస్థను అన్నిరంగాల్లో అభివృద్ధి చేయానికి కృషి జరగుతుందన్నారు. నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి జాబ్ మేళా ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని ,ఇందులో భాగంగా సెట్విన్ సంస్థకూడా ఉద్యోగాలు కల్పించిందన్నారు. ఈకార్యక్రమంలో అకౌంట్స్ ఆఫీసర్ ఓం ప్రకాశ్, మేనేజర్ ఎంఎ మోయిజ్, సూపరింటెండెంట్ పెండ్యాల ప్రసాదరావు, జగన్నాథం పాల్గొన్నారు.

## విద్యారంగంలో నెలకొన్న సమస్యలు వెంటనే పరిష్కరించాలి

**యుపిఎస్‌సి స్టీరింగ్ కమిటి నాయకులు**



తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తున్న యుపిఎస్‌సి నాయకులు

దుండిగల్, ఆగస్టు 12 ప్రభాతవార్త : విద్యారంగంలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ ఉపాధ్యాయ సంఘాల పోరాటి కమిటి సభ్యులు శనివారం గండిమైసమ్మ-దుండిగల్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బదిలీలు, పదోన్నతి ప్రక్రియను వెంటనే ప్రకటించి పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జూన్30తో పిఆర్‌సి గడువు ముగిసినందున పిఆర్‌సి కమిటి వేసి నివేదిక వచ్చువరకు మధ్యంతర భృతి ప్రకటించాలన్నారు. నూతన విద్యావిదానం 2020, నూతన పెన్షన్ పథకమును రద్దు చేసి ఆదాయపన్ను స్లాబ్‌లను సవరిస్తూ 8లక్షల వరకు పన్ను పరిమితిని పెంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో స్టీరింగ్ కమిటి నాయకులు జయసింహారెడ్డి, బ్రహ్మచారి, రమేష్‌కుమార్, మహిపాల్‌రెడ్డి, కుమారస్వామి, పురుషోత్తం, సింహాచలం, తిరుపతి, శ్రీనివాస్, సంతోష్, రమేష్, నారాయణరావు, కృపాకర్, శ్రీరామ్, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## కూచిపూడి నాట్యపరిమళాలను గుభాళింపజేసిన అనన్య రంగప్రవేశం




జ్యోతిప్రకాసనంచేసి అనన్య కూచిపూడి రంగప్రవేశాన్ని ప్రారంభిస్తున్న అతిథులు శ్రీనివాస్‌గౌడ్, జి.కమలాకర్, జె.సంతోష్‌కుమార్ తదితరులు

రవీంద్రభారతి, ఆగస్టు 12 ప్రభాతవార్త : ప్రముఖ కూచిపూడి పాఠశాల దీపాంజలి, తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ సంయుక్త ఆధ్వర్యంలో ప్రఖ్యాత నాట్య గురువు, తెలంగాణ సంగీత నాటక అకాడమీ అధ్యక్షురాలు దీపికారెడ్డి పర్యవేక్షణలో ఆమె శిష్యురాలు అనన్య పొల్సాని కూచిపూడి రంగప్రవేశం జాతీయ కళావేదిక రవీంద్రభారతి ప్రధాన మందిరంలో నాట్యపరిమళాలను గుభాళింపజేసింది. ఈ కార్యక్రమానికి అతిథులుగా విచ్చేసిన ప్రముఖులు తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక, పర్యాటక, క్రీడాశాఖల మంత్రి డా. వి.శ్రీనివాస్‌గౌడ్, రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ మంత్రి గంగుల కమలాకర్, రాజ్యసభ సభ్యుడు జె.సంతోష్‌కుమార్, ఎమ్మెల్యే రవిశంకర్, ఎమ్మెల్సీలు దేశపతి శ్రీనివాస్, కల్వకుంట్ల కవిత, కల్వకుంట్ల శోభ చంద్రశేఖరరావు, తన్నీరు శోభ, భాషా సాంస్కృతికశాఖ సంచాలకుడు డా. మామిడి హరికృష్ణ, పొల్సాని భారతమ్మ, జె.శశికళ, నాట్యగురువులు దీపికారెడ్డి, రాధికరెడ్డి తదితరులతో కలిసి జ్యోతిప్రకాసనంచేశారు.

## హరితహారాన్ని పెంపొందించాలి -కొలన్ సుష్మామహేందర్ రెడ్డి



**శంషాబాద్ ఆగస్టు12,ప్రభాతవార్త :** బస్తీలు గల్లీల్లో హరితహారాన్ని పెంపొందించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ కొలను సుష్మామహేందర్ రెడ్డి సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమంలో భాగంగా 13వ వార్డులోని ప్రకాష్ నగర్ కాలనీలో స్థానిక మున్సిపల్ కౌన్సిలర్ బండి భాగ్యలక్ష్మి శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కలు నాటే కార్యక్రమానికి హాజరైన ఆమె వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్‌తో కలిసి మొక్కలు నాటారు.నాటిన మొక్కలను జాగ్రత్తగా చూసుకోవాలని అవి పెరిగి పెద్దగా అయ్యే వరకు బాధ్యత తీసుకోవాలని సూచించారు.మొక్కలు నాటే కార్యక్రమంలో నార్సింగ్ మార్కెట్ కమిటీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్,మున్సిపల్ కమిషనర్ బోగేశ్వర్లు,కౌన్సిలర్ బండి భాగ్యలక్ష్మి శ్రీకాంత్ యాదవ్ ,కో ఆప్షన్ మెంబర్ రాజేంద్రప్రసాద్,స్థానిక నాయకులు మోహన్ రెడ్డి, ఈశ్వరయ్య,సుదర్శన్,నాగరాజు,శ్రీనివాస్,సిద్దయ్య,రాధాకృష్ణ, క్షపతి,ప్రవీణ్,తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



**చౌడపూర్ ఆగస్టు12,ప్రభాతవార్త :** మహారాష్ట్రకు వలస వెళ్లి అనారోగ్యంతో మృతి చెందిన అడవి వెంకటాపూర్ గ్రామానికి చెందిన విటల్ నాయక్ మరణించడంతో బాదిత కుటుంబానికి టిడిపి ఆధ్వర్యంలో 5వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.జాతీయ కార్యదర్శి కాసాని వీరేష్ అందుబాటులో లేకపోవడంతో స్థానిక టిడిపి మండల నాయకులతో బాధితులకు ఆర్థిక సాయం అందజేసి అండగా ఉంటామని తెలిపారు. సీనియర్ న్యాయవాది టిడిపి జిల్లా నాయకులు బాలముకుందం, మండల టిడిపి అధ్యక్షుడు మాసయ్య,టిడిపి కార్యకర్తలు, పాల్గొన్నారు.

## కలవరపెడుతున్న కళ్ల కలకపై అప్రమత్తం

**-నందిగామ ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన సర్పంచ్**
**-ప్రతి ఒక్కరూ శుభ్రత పాటించాలని పిలుపు**



నందిగామ ప్రభుత్వ ఆసుపత్రిలో కళ్ల కలక రోగులకు మందులు ఇప్పిస్తున్న సర్పంచ్ జిల్లెల వెంకట్ రెడ్డి

**నందిగామ ఆగస్టు12,ప్రభాతవార్త :** వానకాలం సీజన్ ప్రారంభంలో సంభవించే వాతావరణంలో కలిగే మార్పులతో కళ్ల కలక కలవరపెడుతుందని ఈ వ్యాధీ సోకక ముందే ప్రతి ఒక్కరూ శుభ్రత పాటిస్తే మంచిదని నందిగామ సర్పంచ్ జిల్లెల వెంకట్ రెడ్డి సూచించారు.శనివారం నందిగామ మండల కేంద్రంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి కళ్ల కలక వ్యాధి నివారణపై అక్కడి వైద్య సిబ్బందిని ఆరా తీశారు.వారం రోజుల నుండి పదిమంది వరకు ఒకరి నుండి మరోకరికి వ్యాప్తి చెందుతుందని వారందరికి మాత్రలు కళ్ల కలకకు విరుగుడుగా డ్రాప్స్ ఉచితంగా అందజేస్తున్నామని ఆసుపత్రి ఫార్మిసిస్టులు వాణి బదులిచ్చారు.కళ్ల కలకతో భయపడాల్సిన పని లేదని బ్యాక్టీరియా,వైరస్,అలర్జీలతో ఇది వ్యాపి చెందుతుందని వైద్య సిబ్బంది అభిప్రాయం వ్యక్తం చేశారు. వ్యాధి నిరోధక శక్తి తక్కువగా ఉండే వారిలోనే ఎక్కువగా ఈ లక్షణాలు ఎక్కువగా కనిపిస్తున్నాయని వారు పేర్కొన్నారు.ఈ లక్షణాలు కలిగిన వ్యక్తులు బయటకు వెళ్లకుండా కళ్ల అద్దాలు పెట్టుకోవాలని వారికి మిగతా వారు కొద్దిగా దూరంగా ఉండడం మంచిదన్నారు.ఆస్పత్రిని సందర్శించిన వారిలో వార్డు మెంబర్ ఈశ్వర్ యాదవ్,నాయకులు తప్పుడు కిష్టయ్య,కోర్న గోపాల్, సయ్యద్ ఖాజా,తదితరులున్నారు.

## నేడు మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం

**పూడూరు, ఆగస్టు 12, ప్రభాతవార్త :** ఈ నెల 13వతేదిన ఆదివారం (నేడు) పూడూరు మండల కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు,ఎన్కెపల్లి ఎంపిటిసి సురేందర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఉదయం 11 గంటలకు మండల నరిధిలోని మన్నేగూడ జేకే ఫంక్షన్‌హాలులో ప్రారంభమయ్యే ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా పరిగి మాజీ శాసన సభ్యులు,డిసిసి అధ్యక్షులు టి రామ్మోహన్‌రెడ్డి హాజరవుతారని వివరించారు.ఇట్టి సమావేశానికి మండలంలోని ఆయా గ్రామాల కు చెందిన ప్రజా ప్రతినిధులు,పార్టీ నాయకులు,కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ఆలయాల అభివృద్ధికి దాతలు సహకారం అందించాలి: చైర్మన్

**ఘట్‌కేసర్ రూరల్, ఆగస్టు 12, ప్రభాతవార్త:** పోచారం మున్సిపల్ యంనంపేట్‌లోని శ్రీ భూనీళ సమేత రంగనాయక స్వామి ఆలయంలో చైర్మన్ కొండల్ రెడ్డి తన స్వంత నిధులతో బోరు బావి తవ్వించారు. శనివారం ఆలయ ఆవరణలో గ్రామస్తుల కోరిక మేరకు బోరుబావి తవ్వించినట్లు చైర్మన్ తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ మున్సిపల్‌లోని దేవాలయాల అభివృద్ధి కొరకు దాతలు ముందుకు రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ రెడ్యానాయక్, కౌన్సిలర్ నర్రీ ధనలక్ష్మి, ఎస్. రవీందర్, ఆలయ ఈవో భాగ్యలక్ష్మి, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు కె. అంజిరెడ్డి, బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు ఎం. సురేందర్ రెడ్డి, నాయకులు కాశయ్య, పోలగోని రాజేశ్ గౌడ్, బి. సత్తిరెడ్డి, శివకుమార్, బొక్కా బుచ్చిరెడ్డి, బి. రాజేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.



యంనంపేట్ శ్రీ భూనీళ సమేత రంగనాయక స్వామి ఆలయంలో బోరు బావి తవ్వించిన చైర్మన్ కొండల్ రెడ్డి తదితరులు.

# మహనీయుల ఆశయాల సాధనకు ప్రభుత్వం పని చేస్తుంది : మంత్రి సబితారెడ్డి

**కందుకూరు, ఆగస్టు 12, ప్రభాతవార్త:** మహనీయుల ఆశయాలు మహోన్నత మైనవని వారి ఆశయాల సాదనకోసం ముఖ్యమంత్రి కేసిఆర్ నాయకత్వంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర విద్యాశాఖ మాత్యులు పి సబితాఇంద్రారెడ్డి పేర్కొన్నారు. శనివారం మండల పరిదిలోని బండమీదిగూడూరు గ్రామంలో బిఆర్అంబేద్కర్, బాబు జగ్జీవన్‌రాంల విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అథిదిగా హజరై విగ్రహాలను అవిష్కరించి దళితులకు కుట్టు మిషన్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతు మహనీయుల కళలను నెరవేరుస్తు వారికి ఆశయాలను స్పూర్తిగా తీసుకుని కేసిఆర్ నాయకత్వంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. రాష్ట్రానికి తలమానికంగా నిలిచే రాష్ట్ర సచివాలయానికి బిఆర్ అంబేద్కర్ సచివాలయంగా నామకరణం చేయడం జరిగిందన్నారు. దానికి ఎదురుగా అంబేద్క మహనీయుని విగ్రహం ఏర్పాటు సమాజానికి స్పూర్తి దాయకమన్నారు. దళిత బందు కార్యక్రమం చారిత్రాత్మకమని దళితుల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. రాబోయే రోజులలో ఈప్రాంతం అన్ని రంగాలలో దూసుకు పోతుందని ఈ ప్రాంతానికి హైద్రాబాద్ గ్రీన్ ఫార్మాసిటి ఏర్పాటు ప్రత్యేక గుర్తింపును అబివృద్దిని తీసుకు రానున్నదన్నారు. నగరానికి తలమానికంగా నిలుస్తున్న రవాణావ్యవస్త అయిన మెట్రో రైలు కందుకూరు వరకు ఏర్పాటు చేయడం జరుగుతుందని దాని కోసం నిదులు కేటాయించడం జరిగిందని సిఎం కేసిఆర్ ప్రకటించారన్నారు.



బండమీదిగూడూరులో అంబేద్కర్, జగ్జీవన్‌రాంల విగ్రహావిష్కరణ, కుట్టుమిషన్‌ల పంపిణీలో మంత్రి సబితారెడ్డి

అదేవిదంగా 450 పడకల అసుపత్రి మెడికల్ కాలేజీ ఫార్మాసిటికి అనుబందంగా మీర్ఖాన్‌పేట గ్రామంలో ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఫార్మా యూనివర్సిటీ ఏర్పాటు వలన రానున్న రోజులలో ఈ ప్రాంతం అభివృద్ధితో రూపురేఖలు మారుతాయని పేర్కొన్నారు. ఈ ప్రాంతంలోని రైతులు భూములు అమ్ముకోవద్దని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ప్రజలు అండగా నిలవాని మల్లీ కేసిఆర్ నాయకత్వంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని మహనీయుల ఆశయాల స్పూర్తితో పనిచేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి బొక్క జంగారెడ్డి, మహేశ్వరం మార్కెట్ కమిటీ చేర్మెన్ యస్ సురేందర్‌రెడ్డి, పిఎసిఎస్ చేర్మెన్ డి చంద్రశేకర్, నియోజకవర్గం బిఆర్ఎస్ ఎసిసి సెల్ అధ్యక్షులు చిరసాయిలు, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జయేందర్, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు యస్ రాజశేకర్‌రెడ్డి, ఎంపిటిసిలు యెల్లారెడ్డి కాకిరాములు, ఇందిరాదేవేందర్ సర్పంచ్ లు శ్రీలత శ్రీహరి, నరేందర్‌గౌడ్, నాయకులు సామయ్య, దశరథ, శ్రీకాంత్‌రెడ్డి, పారిజాత, కార్తీక్, దీక్షిత్, ప్రకాష్‌రెడ్డి, అనంద్, యాదయ్య, తోపాటు అంబేద్కర్ సంఘాలు, జగ్జీవన్ రాం సంఘాల ప్రతినిదులు అయా పార్టీల నాయకులు కార్యకర్తలు, స్తానిక ప్రజలు, యువకులు పరిసర మండలాల నాయకులు ప్రజా ప్రతినిదులు పాల్గొన్నారు.

# కరుణించండి.... కష్టాలు తీర్చే వరకు పోరాడతాం

**- టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్**
**- బస్తీ బాటలో ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న కాంగ్రెస్ నాయకులు**

**షాద్‌నగర్, ఆగస్టు 12, (ప్రభాతవార్త) :** ఒక్క సారి కరుణించి చూడండి... మీ కష్టాలు తీర్చే వరకు పోరాడుతాం అంటూ... టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ ప్రజలకు మాట ఇస్తూ ప్రతినిత్యం ప్రజల మధ్య తిరుగుతున్నాడు. కాంగ్రెస్ పార్టీ చేపట్టిన బస్తీబాట కార్యక్రమంలో భాగంగా శనివారం షాద్‌నగర్ మున్సిపల్ పరిధిలోని 23వ వార్డులో తిరుగుతూ ప్రజల సమస్యలు తెలుసుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వీర్లపల్లి శంకర్ వాడ వాడలో ప్రజలు సమస్యలు ఒక్కొక్కటిగా తెలుసుకుంటున్నారు. ఈ సందర్భంగా వీర్లపల్లి శంకర్ స్థానిక మీడియాతో మాట్లాడుతూ... వార్డులో ప్రతి ఇంటికి తిరుగుతున్నామని, ప్రజల సమస్యలు వింటుంటే గుండె తరుక్కుపోతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వార్డు ప్రధానంగా డ్రైనేజీ సమస్యలు, వీధిదీపాలు, సీసీ రోడ్లు మౌళిక సదుపాయాలు అంతంత మాత్రంగానే ఉన్నాయని ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చారని ఆయన తెలిపారు. అధికార పార్టీ నాయకులు ప్రజా పాలన మరిచి స్వలాభం కోసం పనిచేస్తున్నారని ఆయన విమర్శించారు. షాద్‌నగర్ మున్సిపాలిటీకి కోట్లాది రూపాయలు, అవార్డులు వస్తున్న ఎందుకు ప్రజల సమస్యలు తీర్చాలేకపోతున్నారని ఆయన ప్రశ్నించారు. మున్సిపాలిటీలో పన్నులు వసూళ్లపై ఉన్న శ్రద్ధ ప్రజల సమస్యలు తీర్చడంపై లేదని ఆయన ఎద్దేవా చేశారు. ప్రజా పాలన మరిచిన నాయకులకు రాబోయే ఎన్నికల్లో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రజల సమస్యలు తీరుతాయని, వారి అవసరాల కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు పనిచేస్తుందని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీని కరుణిస్తే మీ సమస్యలు తీర్చే వరకు పోరాడుతుందని వీర్లపల్లి శంకర్ ఈ సందర్భంగా



మురుగు కాలువ తీరును పరిశీలిస్తున్న కాంగ్రెస్ నాయకులు

ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటిలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలను వివరించారు. అదేవిధంగా అధికార పార్టీ చేస్తున్న మోసపూరిత వాగ్దానాలను ప్రజలకు తెలియజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు యాదయ్యయాదవ్, టీపీసీసీ సభ్యుడు బాబర్‌ఖాన్, బాలరాజ్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చెన్నయ్య, మహిళ నాయకురాలు నాగమణి, ఫరూఖ్‌నగర్ మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, నల్లమోని శ్రీధర్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు అందె మోహన్, చటాన్‌పల్లి కౌన్సిలర్ శ్రీనివాస్, ఎంపీటీసీలు, సర్పంచులు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సెల్ నాయకులు, మహిళా కాంగ్రెస్, కిసాన్ కాంగ్రెస్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# స్వచ్ఛమైన నీటిని తాగితే ఎలాంటి వ్యాధులు రావు

**-విద్యార్థులు కలుషితం లేని నీటిని మాత్రమే తాగాలి**
**-చేవెళ్ల సహకార సంఘం చైర్మన్ దేవర వెంకట్‌రెడ్డి సూచన**

**చేవెళ్ల,ఆగస్టు 12, ప్రభాతవార్త** స్వచ్ఛమైన నీటిని తాగడం మూలంగా ఏలాంటి వ్యాదులు వ్యాపించవని చేవెళ్ల సహకార సంఘం చైర్మన్ దేవర వెంకట్‌రెడ్డి అన్నారు. శనివారం చేవెళ్ల మండల కేంద్రంలోని ఎస్సీ,బిసి,బాలికల వసతి గృహల్లో లక్ష రూపాయలతో వాటర్ ఫిల్టర్‌లను ఏర్పాటు చేశారు.విద్యార్థులు స్వచ్ఛమైన నీరునుతాగాలని ఏర్పాటు చేసిన వాటర్ ఫిల్టర్‌లను ప్రారంబించారు. ఈ సందర్భంగా చేవెళ్ల సహకార సంఘం చైర్మన్ దేవర వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు కలుషితంలేని నిరును మాత్రమే త్రాగాలని, కలుషిత నీరును త్రాగడం మూలంగా అనేక రకాల అంటూ వ్యాదులు సోకేప్రమాదం ఉందన్నారు. వర్షాకాలంలో కలుషితమైన నీరును త్రాగడం వల్ల విద్యార్థులకు సీజనల్ వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందన్నారు. విద్యార్థులకు స్వచ్ఛమైన నీరును అందించేందుకు ఉచితంగా వాటర్‌ఫిల్టర్‌లను ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థులు విద్యతోపాటు తమ ఆరోగ్యంను కాపాడుకోవాలన్నారు.విద్యార్థులకు ఏలాంటి సమస్యలున్న సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల సర్పంచ్ బండారి శైలజ ఆగిరెడ్డి,చేవెళ్ల ఎంపిటిసి గుండాల రాములు,కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకుడు సున్నపు వసంతం,మండల పార్టీ అధ్యక్షుడు వీరేందర్‌రెడ్డి, పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ జూకన్నగారి శ్రీకాంత్ రెడ్డి,



చేవెళ్లలోని వసతి గృహల్లో వాటర్‌ఫిల్టర్‌లను ప్రారంభిస్తున్న చేవెళ్ల సహకార సంఘం చైర్మన్ దేవర వెంకట్‌రెడ్డి

సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు రెడ్డిశెట్టి మదుసూదన్‌గుప్తా, ఉప సర్పంచ్ గంగియాదయ్య,మాజీ ఉపసర్పంచ్ టెకులపల్లి శ్రీనివాస్ యాదవ్, పిఎసి ఎస్ డైరెక్టర్‌లు పాటిదామోదర్‌రెడ్డి, ఫైండ్ల మదుసూదన్‌రెడ్డి,డిసిసి ఉపాధ్యక్షుడు పెంటయ్యగౌడ్, పట్టణ అధ్యక్షుడు బండారు వెంకట్‌రెడ్డి,వార్డు సభ్యులు ఈరమొల్ల మల్లేష్, అవుసుల శోభ, చేవెళ్ల మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మద్దెల శ్రీనివాస్,నాయకులు మల్గారి లక్ష్మారెడ్డి,బ్యాగరి శ్రీనివాస్,బురాన్ సురేష్, యూత్ నాయకుడు సుశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం

**- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నర్సింగ్ నాయక్**



,జిన్నారం గ్రామంలో గ్రామ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సింగ్‌నాయక్,

**కోట్‌పల్లి, ఆగస్టు 12,ప్రభాతవార్త;** వికారాబాద్ నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ రావడం ఖాయమని కోట్‌పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సింగ్ నాయక్ అన్నారు. శనివారం నాడు కోట్‌పల్లి మండల పరిధిలోని జిన్నారం గ్రామంలో గ్రామ కమిటీ ఎన్నికలు నిర్వహించారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ.గత ఎన్నికలో ఇచ్చిన హామిలు ఇంతవరకు బీఆర్ఎస్ పార్టీ అమలు చేయలేరన్నారు.నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తామని ఇంత వరకు అమలు చేయలేదన్నారు. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు ఏవరికో ఒక్కరికి దళితబంధు ఇచ్చితే సరిపోతాదా..అంటూ తెలంగాణ రాష్ట్రంలో దళితులు ఇక లేరా అని అన్నారు. ఓట్లకోసం ప్రజలను మోసం చేయడం బీఆర్ఎస్ పార్టీ అని అన్నారు. వికారాబాద్ నియోజవర్గంలో గతంలో కాంగ్రెస్ పార్టీ చేసిన పనులే తప్పా ఏమి లేదన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. కాంగ్రెస్ పార్టీ హయంలో పేదలకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. ఇందులో గ్రామ కమిటి అధ్యక్షులుగా బాయికాడి నర్సిములు, ఉపాధ్యాక్షులుగా బెగారి అనందం, ప్రధాన కార్యదర్శి మొల్ల బందెల్లి, కోశాధికారి చిన్నమొల్ల నర్సిములు,లను ఎన్నెకోవడం జరిగిందని వారు పేర్కొన్నారు, ఈకార్యక్రమంలో వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పి, నర్సింహరెడ్డి, వికారాబాద్ జిల్లా మైనార్టీ అధ్యక్షులు అయూబ్ అన్సారి, బార్వాద్ ఎంపీటీసీ నర్సింహరెడ్డి, మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి, మోత్కుపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి, నాయకులు అనంత్‌రామ్‌గౌడ్, మోత్కుపల్లి మాజీ సర్పంచు శ్రీనివాస్‌గౌడ్, తలారి రాజు,పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంచుకోవాలి

**-సొంతసంస్థల స్థాపనకు ప్రభుత్వ ప్రోత్సహాం: మిట్టల్**

**ఘట్‌కేసర్, ఆగష్టు 12, ప్రభాతవార్త:** పట్టభద్రులు ఆసక్తి ఉన్న రంగాల్లో అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉద్యోగాలు పొందాలని రెవెన్యూ శాఖ ముఖ్యకార్యదర్శి నవీన్‌మిట్టల్ అన్నారు. ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్‌లోని అనురాగ్ విశ్వవిద్యాలయంలో శనివారం జరిగిన 18వ గ్రాడ్యుయేషన్ డేలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. నేటి రోజుల్లో సమాచారం ప్రతిచోట అందుబాటులో ఉందని, సాంకేతికత వేలిముద్రల వద్ద ఉందని ఆయన పేర్కొన్నారు. యువత బహుళ వర్గాల్లో దేశం అభివృద్ధి చెందాలని కలలు కంటుందని కోవిడ్ ఎక్కడి నుంచైనా పనిని నిర్వహించవచ్చని భోధించిందన్నారు. విద్యార్థులను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దాలని వారి సొంత సంస్థలను స్థాపించి వారి కలల కెరీర్‌ను ప్రారంభించడానికి తెలంగాణ ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని ఆయన చెప్పారు. గత ఏడాది దేశం 8 శాతం వృద్ధి చెందగా అనురాగ్ విశ్వవిద్యాలయం ఉద్యోగాల పరంగా 25 శాతం వృద్ధి చెందడం గొప్ప విషయమన్నారు. ఈవిపి గ్లోబల్ హెడ్ డేటా అనలిటిక్స్, ఎఐ ఎల్‌టిఐ మైండ్‌ట్రీ పి.జితేంద్ర చక్రవర్తి గౌరవ అతిథిగా విచ్చేసి మాట్లాడారు. పోటీతత్వం, సమాజ సేవ కలగలిసి ఉంటే ప్రపంచ పరివర్తనకు సాంకేతికతను గొప్ప ఆయుధంగా తీర్చిదిద్దుతామన్నారు. ఏయూ-ఆర్‌బిఎస్ చైర్మన్, ఎమ్మెల్సీ డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ పట్టభద్రులు భవిష్యత్తులో తమ సంస్థతో ఎప్పటికీ కనెక్ట్ అవ్వాలని అభ్యర్థించారు. ఏయూలో అందిస్తున్న నాణ్యమైన విద్యా భోధన, మెరుగైన ప్లేస్‌మెంట్‌తో ఎంతోమంది సమాజానికి మేలు చేసే విధంగా కృషి చేస్తున్నామని తెలిపారు. ఇంజనీరింగ్ కళాశాల టాపర్ ఎంఎల్.మౌనిక, ఫార్మసీ కళాశాల టాపర్ దస్తరి నందినిలను పల్లా రాఘవరెడ్డి స్మారక బంగారు



విద్యార్థులకు పట్టాలు అందజేస్తున్న దృశ్యం

పతక పురస్కారం, నగదు బహుమతితో సత్కరించారు. అన్ని విభాగాల టాపర్లకు నగదు బహుమతులతో సత్కరించి అభినందించారు. ఇంజనీరింగ్, ఫార్మసీ విభాగాల్లో మొత్తం 1,150 మంది గ్రాడ్యుయేట్లు పాల్గొన్నారు. అవుట్‌గోయింగ్ బ్యాచ్ అత్యధికంగా 38 లక్షల ప్యాకేజీ, 6 లక్షల సగటు ప్యాకేజీతో మొత్తం 2,100కు పైగా ప్లేస్‌మెంట్ ఆఫర్‌లను పొందారని తెలిపారు. ఈసందర్భంగా బిటెక్ పూర్తి చేసిన విద్యార్థులకు భూపరిపాలనా ముఖ్య కమీషనర్ (సీసీఎల్ఏ) నవీన్‌మిట్టల్ చేతుల మీదుగా పట్టాలను అందజేశారు. ఈకార్యక్రమంలో ఏయూ చాన్సలర్ యుబి.దేశాయ్, ఉపకులపతి డాక్టర్ ఎస్.రామచంద్రం, రిజిస్ట్రార్ డాక్టర్ బాలాజీ ఉట్ల, మాజీ రిజిస్ట్రార్ ఎస్.సమీన్‌పాతిమా, సీఈఓ ఎస్.నీలిమ, డీన్లు డాక్టర్ విజయ్‌కుమార్, డాక్టర్ కె.సుధీర్‌రెడ్డి, డాక్టర్ జి.విష్ణుమూర్తి, డాక్టర్ వసుధభక్షి, ప్రొఫెసర్ ముత్తారెడ్డి, వి.శ్రీనివాస్‌రావు, కన్వీనర్ కె.శ్రీనివాస్ చలపతి, విభాగాదిపతులు, అధ్యాపకులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పాలమూరు -రంగారెడ్డి ప్రాజెక్టుకు పర్యావరణ అనుమతులు సరే..

**- మరి లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మాణం సంగతి తేల్చండి...**

**షాద్‌నగర్, ఆగస్టు 12, (ప్రభాతవార్త) :** పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి పర్యావరణ శాఖ నుంచి అనుమతులు వచ్చాయని బీఆర్ఎస్ పార్టీ నాయకులు సంబరపడుతున్నారు కానీ... ఈ ప్రాజెక్టులో చివరిదైనా లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ గురించి ప్రస్తావనను ఎందుకు తీసుకురావడం లేదని పాలమూరు అధ్యాయన వేదిక నాయకులు శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. శుక్రవారం కేంద్ర పర్యావరణ పరిరక్షణ శాఖ నుంచి పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో బీఆర్ఎస్ పార్టీ నాయకులు హంగామ చేస్తున్నారు కానీ అసలు లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు ఎప్పుడు పూర్తి చేస్తారో చెప్పాలని వారు ప్రశ్నించారు. ఎన్నికలు వస్తున్నాయని పర్యావరణ అనుమతులు వచ్చాయని హంగామ చేసే ఈ నాయకులు గత ఎనిమిదేళ్లుగా ఈ రిజర్వాయర్ గురించి ఎందుకు పట్టించుకోలేదని, 2018 ఎన్నికల సమయంలో ఈ ప్రాంతానికి 1 లక్ష ఎకరాలకు సాగునీరు అందిస్తాని చెప్పారుగా ఇప్పుడు ఏమైందని వారు నిలదీశారు. ఇప్పుడు ఈ పర్యావరణ అనుమతులు వచ్చాయని షాద్‌నగర్ ప్రాంత ప్రజలను ఎందుకు మభ్యపెడుతున్నారని, తెరచాటు వ్యవహారాలు అన్ని కట్టిపెట్టి ముందు రిజర్వాయర్ నిర్మాణం సంగతి తెల్చాలని వారు ప్రకటనలో డిమాండ్ చేశారు. ఇకనైనా ఈ ప్రాజెక్టు సంగతి తెల్చి ప్రజల ఆకాంక్షను నెరవేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని పాలమూరు అధ్యాయన వేదిక కో కన్వీనర్ మంధారం నర్సింలు, రంగారెడ్డి జిల్లా కన్వీనర్ కర్ణకోట రవీంద్రనాథ్ తదితరులు ప్రటకనలో కోరారు.

## పాత చీర ఇచ్చారంటూ నిప్పంటించిన మహిళ



చీరకు నిప్పంటించిన మహిళలు

**జిల్లెడు చౌదరిగూడ, ఆగస్టు 12,(ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండలంలోని తూంపల్లి గ్రామంలో శనివారం పాలమురు విష్ణువర్ధన్‌రెడ్డి రాఖి పండుగ తోఫా పేరుతో చీరల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. అయితే గ్రామానికి చెందిన ఓ మహిళ తమకు పాత చీర ఇచ్చారంటు చీరకు నిప్పంటించారు. చీరలు పంపిణీ చేసే బీజెపి నాయకులు కొత్త చీరలు పంపిణీ చేయాలని కాని పాత చీరలు పంపిణీ చేస్తారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఒకే పనికి పదిసార్లు పాలాభిషేకమా..!

**-పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతలపై కాంగ్రెస్ నేతల ఎద్దేవా**



మొయినాబాద్ మండలం కనకమామిడి సమీపంలోని వ్యవసాయ క్షేత్రంలో జరిగిన చేవెళ్ల నియోజకవర్గం ముఖ్యనాయకుల సమావేశం

**మొయినాబాద్, ఆగస్టు 12 ప్రభాతవార్త:** ఒక పనికి పది సార్లు పాలాభిషేకం చేయడం బిఆర్ఎస్ నేతలకే చెల్లిందని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చల్లా నరసింహారెడ్డి ఎద్దేవా చేశారు. అయినా పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి కోర్టు ద్వారా పర్యావరణ అనుమతులు వస్తే దానికి బిఆర్ఎస్ నేతలు, మంత్రులు సంబురాలు చేసుకోవడం, కెసిఆర్‌కు పాలాభిషేకం చేయడం ఎంత వరకు సమంజసమని అన్నారు. మొయినాబాద్ మండలం కనకమామిడి సమీపంలోని వ్యవసాయ క్షేత్రంలో చేవెళ్ల నియోజకవర్గం ముఖ్య నాయకుల సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న నరసింహారెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ నియంత పాలనలో ముఖ్యమంత్రి కెసిఆర్ వద్ద మంత్రులు బటులుగా పని చేస్తున్నారని విమర్శించారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి గతంలో పాదయాత్ర చేసినప్పుడు ప్రజలు, రైతుల సమస్యలు తెలుసుకుని ఈ ప్రాంతానికి న్యాయం చేయాలనే ఉద్దేశ్యంతో అంబేద్కర్ చేవెళ్ల ప్రాణహిత అనే పేరుతో అప్పట్లో ఈ ప్రాజెక్టుకు నామకరణం చేసి శంకుస్థాపన చేశారని అన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత బిఆర్ఎస్ ప్రభుత్వ తీరు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉందని అన్నారు. తాగు నీరు, సాగునీరు పేరుతో డబ్బును దోచుకున్న ప్రభుత్వం కెసిఆర్ ప్రభుత్వమని ఆరోపించారు. బిఆర్ఎస్ ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో నూకలు చెల్లిపోయాయని అన్నారు. రంగారెడ్డి జిల్లాలో 84 గ్రామాల్లో గుదిబండగా ఉన్న 111 జివో ఎత్తివేశామని ప్రకటించి సంబురాలు జరుపుకోవడం బిఆర్ఎస్‌కే చెల్లిందని అన్నారు. రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర ద్వారా గ్రామాల్లోని ప్రజలకు అభివృద్ధిపై స్పష్టత వచ్చిందని అన్నారు. వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. రంగారెడ్డి జిల్లాలోని 8 అసెంబ్లీ స్థానాలకు గాను ఏడు స్థానాలు పక్కగా గెలుపొందడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో టిపిసిసి అధికార పత్రినిధి గౌరీ సతీష్, టిపిసిసి కార్యవర్గ సభ్యుడు, చేవెళ్ల కాంగ్రెస్ నాయకుడు షాబాద్ దర్శన్, జిల్లా ఫిషర్మెన్ చైర్మన్ నారాయణపురం మహేందర్ ముదిరాజ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తమల మాణయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మగౌరవ భవన స్థలాన్ని తిరిగి సాధించుకోవడం అభినందనీయం

**- రాష్ట్ర సగర సంఘం నాయకులకు ప్రత్యేక ధన్యావాదాలు**

**షాద్‌నగర్, ఆగస్టు 12, (ప్రభాతవార్త) :** తెలంగాణ రాష్ట్ర సగర జాతి అభివృద్ధి కోసం రంగారెడ్డి జిల్లా కోకాపేట పరిధిలో సగర సంఘం ఆత్మగౌరవ భవన నిర్మాణం కోసం గతంలో కేటాయించిన స్థలాన్ని మార్చుతున్నట్లు తెలియడంతో గత మూడున్నర సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్ర సగర సంఘం నాయకులు, అనుబంధ కమిటీలు నిర్విరామంగా పోరాటాలు చేసి నేడు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించి తిరిగి అదే స్థలాన్ని కేటాయించేలా కృషి చేసిన రాష్ట్ర సరగ సంఘం సభ్యులకు షాద్‌నగర్ సగర సంఘం తరుపున ప్రత్యేక అభినంధన ధన్యావాదాలు. శనివారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గతంలో కేటాయించిన కోకాపేటలోని 5వ ప్లాట్ లోని స్థలాన్ని తిరిగి సగర సంఘం ఆత్మగౌరవ భవన నిర్మాణానికి కేటాయిస్తున్నట్లు ఉత్తర్వులు అందించడంతో యవత్ తెలంగాణ సగరుల ఆకాంక్ష నేరవేరిందని, ఈ విజయానికి కారకులైన తెలంగాణ సగర సంఘం అధ్యక్షుడు శేఖర్‌సాగర్, సభ్యులకు, నాయకులకు, అనుబంధ కమిటీలకు, ప్రతి సగర బంధువులకు షాద్‌నగరన సగర సంఘం తరుపున ఒక ప్రకటనలో ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. సగరుల అభివృద్ధికోసం మున్ముందు మరింత ఐక్యమత్యంతో ముందుకు సాగుదామని, సగరుల ఉనికిని చాటుదామని వారు అన్నారు. సగరుల ఆత్మగౌరవ భవనానికి స్థలాన్ని తిరిగి మంజూరు చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ప్రత్యేక ధనవ్యాదాలు తెలియజేస్తున్నామని వారు పేర్కొన్నారు.